277) సౌరాష్ట్ర

ప॥ మంచిదాయ దానికేమి మాటలు పోట్లయ్యీనా। పెంచి యెంతసేసినా నీపెద్దరిక మింతేకా॥

చ॥ మెల్లనే మాటలాడితే మించి ఇందరికి తోడాను। తెల్లమిగా నాడేవు తిట్టితినంటా।
బల్లిదుడ వౌదువయ్య పని యిందే కానవచ్చె। కల్లలాడేవా నీవు కలుగగ బోలును॥

చ॥ పూవుల చెండిచితేను పూచి ఇందరితోడాను। వేవేలుగా చెప్పేవు వేసితినంటా।
దేవరవుగావా నీవు తెలిసె నిన్నియు మాకు। నీవల్ల నేరమున్నదా నిజముగా బోలును॥

చ॥ పాదాలు సేవసేసితే పైపై నిందరితోడాను। గోదాన జెప్పేవు బెట్టి గుద్దితినంటా।
యీడెస శ్రీవేంకటేశ యెనసితి విక మీర। సాదవుగావా ఇవే చవులు గాబోను॥